మోస్రా జీపీ పరిశీలన

చందూర్, మార్చి 23 : మోస్రా గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని డీపీవో తరుణ్‌కుమార్ శనివారం తనిఖీ చేశారు. పన్ను వసూలు చేయడంలో పంచాయతీ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంటి పన్నులను త్వరగా వసూలు చేయాలని ఆదేశించారు. అనంతరం పల్లె ప్రకృతివనాన్ని పరిశీలించారు. గుంట స్థలంలో 3000 మొక్కలు ఉండాలని, నర్సరీలో తక్కువ మొక్కలను పెంచుతున్నారని అసంతృప్తి వ్యక్తం చేశారు. డంపింగ్ యార్డును, పాఠశాలను పరిశీలించారు. ఆయన వెంట డీఎల్పీవో సాయిబాబా, డిప్యూటీ తహసీల్దార్ , గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి సాయిలు, ఎంపీడీవో ప్రవీణ్, ఎంపీవో మహ్మద్ రఫీ, పంచాయతి కార్యదర్శి ప్రేమ్‌కుమార్ తదితరులు ఉన్నారు.

కొనసాగుతున్న 'పది' పరీక్షలు

ఖలీల్‌వాడి/ ఇందల్వాయి, మార్చి 21 : జిల్లావ్యాప్తంగా పదోతరగతి పరీక్షలు కొనసాగుతున్నాయి. నాలుగో రోజు శనివారం మ్యాథ్స్ పరీక్షను నిర్వహించారు. జిల్లావ్యాప్తంగా 22,135 మంది విద్యార్థులకు 22,081 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా.. 54 మంది గైర్హాజరైనట్లు డీఈవో దుర్గాప్రసాద్ వెల్లడించారు. జిల్లావ్యాప్తంగా ప్రత్యేక బృందాలు, ఫ్లయింగ్ స్క్వాడ్‌లు పలు పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశారు. ఇందల్వాయిలోని పరీక్షా కేంద్రాల్లో మొత్తం 480 మంది పరీక్షకు హాజరైనట్లు ఎంఈవో శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు.

యువతి అదృశ్యం

గాదరి సృజన

ధర్పల్లి, మార్చి 23 : మండలంలోని ప్రాజెక్టు రామడుగు గ్రామానికి చెందిన యువతి గాదరి సృజన అదృశ్యమైనట్లు ఎస్సై విక్రమ్ తెలిపారు. సృజన ఈనెల 21న ఉదయం 8 గంటల ప్రాంతంలో జిల్లాకేంద్రంలో కంప్యూటర్ క్లాస్‌కు అని ఇంట్లో చెప్పి వెళ్లింది. ఇంటికి తిరిగి రాకపోవడం, ఫోన్ స్విచ్ఛాఫ్ రావడం, ఆచూకీ లభించకపోవడంతో ఆమె తండ్రి మహిపాల్ శనివారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని, దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై తెలిపారు.

పోక్సో, ఎన్‌డీపీఎస్ యాక్ట్‌లపై అవగాహన

అవగాహన కల్పిస్తున్న జిల్లా ప్రధానన్యాయమూర్తి సునీత కుంచాల

వినాయక్‌నగర్, మార్చి 23 : నిజామాబాద్ జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాలులో పోక్సో, ఎన్‌డీపీఎస్ చట్టాలపై శనివారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ప్రధానన్యాయమూర్తి సునీత కుంచాలతోపాటు అదనపు కలెక్టర్ కిరణ్‌కుమార్, పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ సింగెనవార్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ పద్మావతి హాజరై వివిధ శాఖల అధికారులకు ఆయా చట్టాలపై అవగాహన కల్పించారు. హైదరాబాద్‌కు చెందిన సీనియర్ న్యాయవాది గోపాలకృష్ణ గోఖలే సెకండ్ సెషన్‌లో ఎన్‌డీపీఎస్ చట్టంపై క్షుణ్ణంగా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మెజిస్ట్రేట్ కుష్బూ ఉపాధ్యాయ, దీప్తి, గోపి కృష్ణ, శ్రీనివాస్, జ్యూనీ ఐపీఎస్ చైతన్యారెడ్డి, ఏఎస్పీ శిషాద్రి, న్యాయసంస్థ, పోలీస్ శాఖ, చైల్డ్ వెల్ఫేర్, సఖీ సెంటర్, పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ తదితరులు పాల్గొన్నారు.

వైద్యసేవలను గ్రామీణ ప్రాంతాలకు విస్తరింపజేయాలి

అధ్యాపకుల బృందంతో బీడీఎస్, ఎండీఎస్ పట్టా పొందిన విద్యార్థులు

సారంగాపూర్, మార్చి 23 : వైద్యసేవలను గ్రామీణ ప్రాంతాలకు విస్తరింపజేయాలని నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి పిలుపునిచ్చారు. నిజామాబాద్ రూరల్ మండలంలోని మల్లారం గ్రామశివారులో ఉన్న మేఘన డెంటల్ కళాశాల ప్రాంగణంలో మూడురోజులపాటు నిర్వహించిన నేషనల్ డెంటల్ కన్వెన్షన్ కార్యక్రమం శనివారం ముగిసింది. ఈ కార్యక్రమానికి ఆయన హాజరై మేఘన కళాశాలలో బీడీఎస్, ఎండీఎస్‌లో పట్టభద్రులైన 243 మందికి డాక్టరేట్ పట్టాలు అందజేశారు. కార్యక్రమంలో మేఘన డెంటల్ కళాశాల, హైదరాబాద్ ప్రభుత్వ దంత వైద్యకళాశాలల ప్రిన్సిపాళ్లు డాక్టర్ ప్రతాప్‌కుమార్, వైస్‌ప్రిన్సిపాల్ కళ్యాణ్‌చక్రవర్తి, డాక్టర్ అరుణ, వెల్స్ అడ్మిన్ డైరెక్టర్ డాక్టర్ ఉమానగేశ్, వైద్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

అంతర్రాష్ట్ర చెక్‌పోస్టు వద్ద అప్రమత్తంగా ఉండాలి

చెక్‌పోస్టు వద్ద సిబ్బందితో మాట్లాడుతున్న ఎన్నికల రిటర్నింగ్ అధికారి రమేశ్‌రాథోడ్

కోటగిరి, మార్చి 23 : లోకసభ ఎన్నికల నేపథ్యంలో మహారాష్ట్ర-తెలంగాణ మధ్య ఏర్పాటు చేసిన అంతర్రాష్ట్ర చెక్‌పోస్టు వద్ద విధులు నిర్వహించే అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, ఎన్నికల రిటర్నింగ్ అధికారి రమేశ్‌రాథోడ్ అన్నారు. పొతంగల్ మండల కేంద్ర సమీపంలో మహారాష్ట్ర సరిహద్దులో ఉన్న అంతర్రాష్ట్ర చెక్‌పోస్టు, మహారాష్ట్ర చెక్‌పోస్టును ఆయన శనివారం తనిఖీ చేశారు. ప్రతివాహనాన్ని తనిఖీ చేయాలని సిబ్బందికి సూచించారు. ఆయన వెంట పొతంగల్ తహసీల్దార్ మల్లయ్య, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

పక్షం రోజులైనా పట్టింపులేదు !

కేశారం-మైలారం రోడ్డుపై అడ్డంగా పడిన చెట్టు

ధర్పల్లి, మార్చి 23 : రోడ్డుకు అడ్డంగా చెట్టు కూలి పక్షం రోజులు గడుస్తున్నా పట్టించుకునే వారు లేక ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల కురిసిన అకాల వర్షం, ఈదురుగాలులకు మండలంలోని కేశారం నుంచి మైలారం గ్రామానికి వెళ్లే దారిలో పెద్ద చెట్టు రోడ్డుపై నేలకొరిగింది. సుమారు 15 రోజులు కావస్తున్నా పంచాయతీ అధికారులు గానీ, ఆర్‌అండ్‌బీ అధికారులు గానీ పట్టించుకోకపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రమాదాలు చోటుచేసుకోకముందే అధికారులు స్పందించి, చెట్టును తొలగించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

రేపు హున్సాలో 'పిడి గుద్దులాట'

బోధన్ రూరల్, మార్చి 23: హోలీ పండగ సందర్భంగా సోమవారం 'పిడిగుద్దులాట' నిర్వహించేందుకు సాలూరా మండలంలోని హున్సా గ్రామంలో ఏర్పాట్లు చేస్తున్నారు. హోలీ సందర్భంగా ప్రతి గ్రామంలో రంగులు చల్లుకుని వేడుకలు నిర్వహిస్తుండగా, ఇక్కడ నిర్వహించే పిడిగుద్దులాటతో గ్రామానికి ప్రత్యేకత ఉంది. గ్రామస్తులు రెండు గ్రూపులుగా ఏర్పడి, మధ్యలో తాడు కట్టి ఒకరిపై ఒకరు పిడికిలితో గుద్దుకుంటారు. ఈ ఆటను తిలకించేందుకు చుట్టుపక్కల గ్రామాలతోపాటు, మహారాష్ట్ర నుంచి తరలివస్తారు. ఇందుకు గ్రామంలో ఏర్పాట్లు పూర్తి చేశారు.

సంక్షిప్తంగా..

● **పలు గ్రామాల్లో కామదహనం** – ధర్పల్లి/ ఇందల్వాయి/ చందూర్/ నందిపేట్, మార్చి 23 : జిల్లాలోని పలు గ్రామాల్లో హోలీ పండుగ సందర్భంగా కామదహన కార్యక్రమాలను శనివారం రాత్రి నిర్వహించారు. ధర్పల్లిలోని గాంధీచౌక్ వద్ద పిడకలతో సంప్రదాయబద్ధంగా కామదహనం నిర్వహించారు. ఇందల్వాయి మండలకేంద్రంతోపాటు తిర్మన్‌పల్లి, గన్నారం, నల్లవెల్లి, సిర్నాపల్లి, అన్సాన్‌పల్లి, ఎల్లారెడ్డిపల్లి, చందూర్‌లో వీడీసీల ఆధ్వర్యంలో కామదహనం నిర్వహించారు. నందిపేట్ మండలకేంద్రంతోపాటు వివిధ గ్రామాల్లో శనివారం రాత్రి కామదహనం నిర్వహించారు. నందిపేట్, అయిలాపూర్, బజార్‌కొత్తూర్, ఉమ్మెడ, సీహెచ్ కొండూర్, తల్వేద తదితర గ్రామాల్లో ప్రత్యేక పూజలు చేసి కామదహనం చేశారు. ఆదివారం హోలీ పండుగ నిర్వహించనున్నట్లు గ్రామపెద్దలు తెలిపారు.

● **మహిళా సమాఖ్య సమావేశం** – నందిపేట్, మార్చి 23: మండల మహిళా సమాఖ్య సమావేశం సమాఖ్య కార్యాలయంలో ఎర్రం పద్మ అధ్యక్షతన శనివారం నిర్వహించారు. లోకోస్ యాప్‌లో సమస్యలపై డీపీఎం శ్రీనివాస్ ఐబీ ఏపీఎం సరోజిని, సీఆర్ శ్రీదేవి మాట్లాడారు. సెర్ప్ కార్యక్రమాలను వివరించారు. ఏపీఎం మాణిక్యం, సీసీలు తదితరులు పాల్గొన్నారు.

● **నేడు కుస్తీ పోటీలు**– రెంజల్,మార్చి 23: పలు గ్రామాల్లో హోలీ పండుగను పురస్కరించుకొని గ్రామాభివృద్ధి కమిటీల ఆధ్వర్యంలో ఆదివారం కుస్తీ పోటీలు నిర్వహించనున్నారు. దూపల్లి, రెంజల్, సాటాపూర్‌లో నిర్వహించే కుస్తీ పోటీలకు జిల్లాతోపాటు మహారాష్ట్ర మల్లయోధులు పాల్గొంటారని కమిటీ సభ్యులు పేర్కొన్నారు.

● **ఇంగ్లిష్‌పై పట్టుసాధించాలి** – నందిపేట్, మార్చి 23: ఇంగ్లిష్‌పై పట్టు సాధించడం ద్వారానే ప్రపంచ వ్యాప్తంగా ఏ రంగంలోనైనా విజయం సాధించడానికి అవకాశాలు మెండుగా ఉంటాయని శ్రీ సూర్యోదయ హైస్కూల్ కరస్పాండెంట్ నాగరావు అన్నారు. మండల కేంద్రంలోని పాఠశాల ఆవరణలో ఇంగ్లిష్ ఈవెంట్ కార్యక్రమం నిర్వహించారు. తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు.
హెడ్‌మాస్టర్ సురేశ్, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

● **బెల్ట్‌షాపుపై దాడి** – నందిపేట్, మార్చి 23: ఖుద్వాన్‌పూర్‌లో బెల్ట్‌షాపుపై దాడి చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్సై రాహుల్ శనివారం తెలిపారు. శాపూర్ సాయన్న తన ఇంట్లో మద్యం విక్రయిస్తున్నారన్న సమాచారం మేరకు దాడి చేయగా ఏడు లీటర్ల మద్యం లభ్యమైందని తెలిపారు. మద్యం స్వాధీనం చేసుకుని కేసు దర్యాప్తు చేస్తున్నామన్నారు.

● **కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలి**– శక్కర్‌నగర్, మార్చి 23: ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్ముల గంగాధర్ శనివారం ఒక ప్రకనలో డిమాండ్ చేశారు. బోధన్ పరిధిలో చాలా వరకు రైతులు వరి కోతలు ప్రారంభించారని పేర్కొన్నారు.

జడ్పీచైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు మనవరాలు లిఖిత పుట్టిన రోజును జిల్లా కేంద్రంలోని స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీకన్‌స్ట్రక్షన్ దివ్యాంగుల పాఠశాలలో జడ్పీచైర్మన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి విద్యార్థులకు తినిపించారు. అనంతరం జడ్పీచైర్మన్ అన్నదానం చేశారు.
– ఖలీల్‌వాడి, మార్చి 23

సద్వినియోగం చేసుకోవాలి

మోర్తాడ్/మాక్లూర్/కోటగిరి/వర్ని, మార్చి23: అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న సేవలను గర్భిణులు, బాలింతలు, పిల్లలు, కిశోరబాలికలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వేల్ఫేర్ ఆఫీసర్ రసూల్‌బీ అన్నారు. మోర్తాడ్‌లో శనివారం నిర్వహించిన పోషణ పక్వాడా కార్యక్రమానికి ఆమె హాజరై మాట్లాడారు. అనంతరం సామూహిక సీమంతాలు, అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వహించారు. పిల్లలకు పాటలపోటీలు నిర్వహించి బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ బీమ్‌గల్ సీడీపీవో స్వర్ణలత, ఏసీడీపీవో జ్ఞానేశ్వరి, సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు. మాక్లూర్ మండలంలోని అమ్రాద్ రైతు వేదికలో డిచ్‌పల్లి ప్రాజెక్ట్ పరిధిలోని అంగన్‌వాడీలకు నిర్వహించిన పోషణ్ పక్వాడా కార్యక్రమానికి డీడబ్ల్యూవో రసూల్‌బీ హాజరై మాట్లాడారు. సమూహిక సీమంతాలు, పిల్లలకు అన్నప్రాసన, ఐదేండ్లు నిండిన పిల్లలకు అక్షరాభ్యాసం నిర్వహించారు. ఎంపీడీవో జైకాంత్రి, తహసీల్దార్ షబ్బీర్, బీఆర్‌బీ కోఆర్డినేటర్ విజయ లక్ష్మి, డీటీ పద్మలత, సీడీపీవో స్వర్ణలత, సూపర్‌వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

పౌష్టికాహారాన్ని తీసుకోవడంతోనే సంపూర్ణ ఆరోగ్యంగా ఉండగలమని బోధన్ సీడీపీవో జానకి అన్నారు. పోషణ పక్షం ముగింపు సందర్భంగా కోటగిరి అంగన్‌వాడీ కేంద్రంలో కోటగిరి, పొతంగల్ మండలాల సూపర్‌వైజర్లు మణి, సుమలత ఆధ్వర్యంలో పోషణ స్థితిపై శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. తల్లి పాలు, చిరుధాన్యాలపై అవగాహన కల్పించారు. ఇంట్లోనే పౌష్టికాహారం తయారు చేసుకునే విధానాన్ని వివరించారు. గర్భిణులకు సీమంతాలు, చిన్నారులకు అన్నప్రాసన నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్‌ఈవో గోవర్ధన్, సాయికుమార్, అంగన్‌వాడీ టీచర్లు జమున పాల్గొన్నారు.వర్ని మండలం జాకోరలో పోషణ్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా అంగన్‌వాడీ కార్యకర్తలు ర్యాలీ నిర్వహించారు. అనంతరం పోషకాహార పదార్థాల ప్రదర్శన చేసి, గర్భిణులు, చిన్నారుల తల్లితండ్రులకు పోషకాహారంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు రిజ్వానా, శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

మోర్తాడ్‌లో మాట్లాడుతున్న డీడబ్ల్యూవో రసూల్‌బీ

కోటగిరిలో గర్భిణులకు సీమంతం చేస్తున్న సీడీపీవో జానకి, సూపర్‌వైజర్లు

PUBLIC NOTICE

General public are hereby informed that my client **M/S Shriram Finance Ltd, Nizamabad Branch-II, Dist. Nizamabad** agreed to accord Loan to **Hamed Bin Ghanam** S/o Ghanam Bin Sayeed, Aged 57 Yrs, Occ:Business, R/o H.No.8-3-594, Dharu Galli, Nizamabad (Borrower / Property holder) mortgage of the schedule referred plot property. The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **(7) days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived' and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property. Hence this notice

SCHEDULE OF THE PROPERTY

That the existing Tin Sheet Roofed Residential House with Open Place bearing Municipal No.8-6-582, admeasuring total area 191.64 Sq. Yds equal to 160.23 Sq.Mtrs out of which Tin sheet Roof Plinth area 1200.00 Sq.Feet, situated in Ward No.8, Block No.6 at Dharugalli, Near Dharugalli Masjid, Nizamabad of Nizamabad District, within the limits of Municipal Corporation, Nizamabad, under the jurisdiction of Regn.Sub Dist and Regn.Dist Nizamabad, [Subject matter of the Regd.Sale Deed Doct No.9129/2023 Dt.27.09.2023 SRO Nizamabad].

As bounded by : North: House of Hafeez Unnisa Begum W/o M.A.Majeed,**South:** Lane, **East:** House of Smt Asma Vaseem and House of Mohammed Bin Sayeed,**West :**Existing Road.

Sd/- R.JAGADISHWER RAO, Advocate
Subhash Nagar, Nizamabad. Cell: 9848094409

PUBLIC NOTICE

General public are hereby informed that my client **M/S Shriram Finance Ltd, Nizamabad Branch-II, Dist. Nizamabad** agreed to accord Loan to **G.Venkatadri** S/o Balaraju, Aged 28 Yrs, Occ:Business, R/o H.No.1-147/3, Mallapur (A) Village, Nizamabad Rural Mandal, Nizamabad (Dist) (Borrower / Property holder) mortgage of the schedule referred plot property. The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **(7) days** of this notice. The objections raised afterwards shall be deemed to be "Waived and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property. Hence this notice

SCHEDULE OF THE PROPERTY

That the Part of Open Place bearing Part of G.P.No.1-143/8, situated at Malkapur (A) Village, Nizamabad Rural Mandal, Nizamabad District, admeasuring (194.23) Sq. Yds, or (162.39) Sq.Mtrs within the limits of Gram Panchayat Malkapur (A) Village, under the Jurisdiction of Regn.Sub Dist Nizamabad Rural and Regn. Dist Nizamabad, [Subject matter of the Regd.Sale Deed Doct No.5752/2021 Dt.07.04.2021 SRO Nizamabad Rural].

As bounded by : **North:** Part of Open Place bearing Part of same Gram Panchayat No.1-143/8of Vendor sold to Adoni Nagaraju,**South:** G.P.Road,**East:** G.P.Road **West:** Lane

Sd/- R.JAGADISHWER RAO, Advocate
Subhash Nagar, Nizamabad. Cell: 9848094409

పదోతరగతి పరీక్షా కేంద్రాల తనిఖీ

శక్కర్‌నగర్, మార్చి 23: బోధన్ పట్టణంతోపాటు సాలూరా, బోధన్ మండలాల్లో శనివారం నిర్వహించిన పదో తరగతి పరీక్ష కేంద్రాల్లో ఏడుగురు విద్యార్థులు గైర్హాజరైనట్లు మండల విద్యాధికారి నాగనాథ్ తెలిపారు. బోధన్ పట్టణంలోని విద్యావికాస్, ప్రభుత్వ ఉన్నత పాఠశాల (జేసీ) కేంద్రాలను పదో తరగతి పరీక్షల పర్యవేక్షణ ప్రత్యేకాధికారి, వేల్పూర్ మండల విద్యాధికారి వనజ తనిఖీ చేశారు. విద్యార్థులకు పరీక్షా కేంద్రాల్లో అసౌకర్యం కలుగకుండా ఏర్పాటు చేయాలని అధికారులు, సిబ్బందికి సూచించారు.

పంట నష్టం వివరాలు నమోదు చేయించుకోవాలి

ఎడపల్లి, మార్చి 23: వారం రోజుల క్రితం గాలి వానకు వరి పంట నష్టపోయిన రైతులు మండల వ్యవసాయ అధికారుల వద్ద వివరాలు నమోదు చేయించుకోవాలని కిసాన్ కేత్ మండల అధ్యక్షుడు శివ రామ ప్రసాద్ అన్నారు. శనివారం ఆయన మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. నష్ట పోయిన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం పరిహారం అందిస్తుందని పేర్కొన్నారు. సమావేశంలో నాయకులు రాజ్ కుమార్, హబీబ్, ప్రతాప్ రెడ్డి, నిరడి రవి, ఒద్దెన్న తదితరులు పాల్గొన్నారు.

గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

రుద్రూర్, మార్చి 23 : మండల కేంద్రంలో పశువైద్యాధికారి సంతోష్‌కుమార్ ఆధ్వర్యంలో గేదెలకు శనివారం గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. పాడి రైతుల ఇండ్లకు వెళ్లి సుమారు 60 గేదెలకు టీకాలు వేసినట్లు ఆయన చెప్పారు.

పారదర్శకంగా సర్వే చేయాలి

సర్వేను స్థలాన్ని పరిశీలిస్తున్న ఆర్డీవో రాజాగౌడ్

బాల్కొండ, మార్చి 23: మండల కేంద్రంలోని ప్రభుత్వ స్థలం సర్వే నంబరులో 1333లో అపోహలకు తావులేకుండా పారదర్శకంగా సర్వే చేయాలని ఆర్డీవో రాజాగౌడ్ సర్వేయర్లను ఆదేశించారు. శనివారం అధికారులతో కలిసి సర్వేను పరిశీలించారు. 224.19 ఎకరాల ప్రభుత్వ స్థలంలో కొందరు ప్రైవేట్ వ్యక్తులు అక్రమ నిర్మాణాలు చేపట్టారని స్థానికులు ఇచ్చిన ఫిర్యాదుతో అధికారులు సర్వే చేపడుతున్నారు. ఈ మేరకు సర్వేను ఆర్డీవో పరిశీలించి పలు సూచనలు చేశారు. గతంలో లబ్ధిదారులకు ఇచ్చిన పట్టాలను పరిశీలించి నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. గొడవలకు తావు లేకుండా సర్వే చేయాలన్నారు.

ఇంటింటా తిరుగుతూ పట్టాల పరిశీలన

వివాద ప్రభుత్వ స్థలంలో 1995లో ప్రభుత్వం పేదలకు భూపంపిణీ చేయగా పట్టాలను అధికారులు ఇంటింటికీ తిరుగుతూ పరిశీలించారు. అంతకుముందు తహసీల్ కార్యాలయంలో పలు రికార్డులను ఆర్డీవో పరిశీలించారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీధర్, డీటీ వినోద్, సర్వేయర్లు పాల్గొన్నారు.

తప్పిపోయిన చిన్నారులు..

● **తల్లికి అప్పగించిన పోలీసులు**

రెంజల్, మార్చి 23 : తప్పిపోయిన ఇద్దరు బాలికలను స్థానిక పోలీసులు తల్లికి శనివారం అప్పగించారు. రెంజల్ ఎస్సై సాయన్న తెలిపిన వివరాల ప్రకారం.. వర్ని మండల కేంద్రానికి చెందిన ఇద్దరు బాలికలు ఇందూ, సంగీత తప్పిపోయి శుక్రవారం రాత్రి బోధన్ నుంచి ఆర్టీసీ బస్సులో వచ్చి రెంజల్ మండలం కందకుర్తి గ్రామంలో దిగారు. అదే గ్రామానికి చెందిన కొందరు దగ్గరకు చేరదీసి రెంజల్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. వివరాలను సేకరించగా తల్లిదండ్రులు పెంటవ్వ, పెంటయ్య అని చెప్పారు. దీంతో వారిని వర్ని పోలీస్ స్టేషన్‌కు తరలించి వారి తల్లి పెంటవ్వ కు అప్పగించినట్లు ఎస్సై పేర్కొన్నారు.

పిల్లలను తల్లికి అప్పగిస్తున్న రెంజల్ పోలీసులు

పీఏసీఎస్‌కు తాళం వేసిన రైతులు

కోనసముందర్ పీఏసీఎస్‌కు తాళం వేస్తున్న రైతులు

● **సీఈవో, సిబ్బంది లెక్కలు సరిగా చెప్పడం లేదని ఆగ్రహం**

కమ్మర్‌పల్లి, మార్చి 23: పలు కమీషన్ల రూపంలో సొసైటీకి వచ్చిన డబ్బుల లెక్కల్లో స్పష్టత ఇవ్వడం లేదంటూ మండలంలోని కోనసముందర్ పీఏసీఎస్‌లో సీఈవో రాజేశ్వర్, సిబ్బందిపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేసి కార్యాలయానికి తాళం వేశారు. శనివారం మహాజనసభ నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషన్ డబ్బుల వివరాలు తెలపాలని రైతులు కోరారు. లెక్కలు సరిగా చెప్పడంలేదని రైతులు కార్యాలయానికి తాళం వేశారు. ఈ వ్యవహారంపై డీసీవోకు ఫిర్యాదు చేసి విచారణ చేపట్టాలని కోరుతూ పాలకవర్గం తీర్మానం చేసింది.

రూరల్ మండలంలోని మల్కాపూర్ తండా ప్రైమరీ స్కూల్‌లో శనివారం హోలీ పండుగ సంబురాలు నిర్వహించారు. చిన్నారులు రంగులు పూసుకొని పండుగ శుభాకాంక్షలు చెప్పుకున్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు హోలీ పండుగ ప్రాశస్త్యాన్ని వివరించారు.
– సారంగాపూర్, మార్చి 23

ఆర్మూర్‌లో అక్రమ కట్టడం పరిశీలన

అక్రమ కట్టడాన్ని పరిశీలిస్తున్న అధికారులు

ఆర్మూర్‌టౌన్,మార్చి23: మున్సిపల్ పరిధిలోని పెర్కిట్‌లో నిర్మిస్తున్న అక్రమ కట్టడాన్ని మున్సిపల్ కమిషనర్ రాజు శనివారం పరిశీలించారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణం చేపడుతున్నట్లు స్థానికులు అందించిన ఫిర్యాదు మేరకు టౌన్ ప్లానింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ పెర్కిట్‌లోని ఎమ్మార్ గార్డెన్ వెనుక చందూరి పద్మావతి మూడంతస్తుల భవన నిర్మాణానికి మున్సిపల్ నుంచి అనుమతి పొందారని అన్నారు. గ్రౌండ్ ఫ్లోర్‌లో ఎలాంటి కట్టడాలూ చేయకుండా పార్కింగ్ కోసం స్థలం వదిలేశారని పేర్కొన్నారు. మున్సిపల్ నుంచి తీసుకున్న అనుమతి ప్రకారం పనులు చేపట్టడం లేదని కమిషనర్ తెలిపారు. మూడంతస్తులకు అనుమతి పొంది నాలుగో అంతస్తులో పెంటౌస్ నిర్మించారని అధికారులు గుర్తించారు. భవన నిర్మాణంలో తేడాలున్నందున యజమానికి నోటీసులు జారీ చేయాలని టౌన్ ప్లానింగ్ సిబ్బందిని కమిషనర్ ఆదేశించారు.

ఎల్‌వోసీ మంజూరు

కమ్మర్‌పల్లి, మార్చి 23: హాసాకొత్తూర్‌కు చెందిన బద్దం బాలాయికి నిమ్స్ దవాఖానలో చికిత్స కోసం కాంగ్రెస్ బాల్కొండ నియోజకవర్గ ఇన్‌చార్జి ముత్యాల సునీల్‌కుమార్ రూ.లక్షా 10 వేల ఎల్‌వోసీ మంజూరు చేయించినట్లు స్థానిక కాంగ్రెస్ నాయకులు తెలిపారు. బాలాయి తీవ్ర అనారోగ్యంతో దవాఖానలో చేరినట్లు పేర్కొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

★I,NOMULA PEDDA GANGA REDDY S/O NOMULA GANGARAM, R/o.H.No.1-72, Pachalanadkuda,Velpur(M),Nzb(D),Changed My Name As NOMULA GANGA REDDY
NTZ-324634

SERVICES

★మీరు కోర్టు కేసులతో బాధ పడుతున్నారా? NOC ఇబ్బందులు ఉన్నాయా? మీ కేసులు మీరే వాదించుకోండి. మేము మీకు న్యాయ సలహాలు ఇస్తాము. GLS, L.B.Nagar, Hyd. 7893011777.
NT-311873-All

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ క్లాసిఫైడ్ 200/- మాత్రమే.
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
"పేరు మార్పిడి" ప్రకటన 4 లైన్లకు 250/-
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
GST వర్తించును
సెల్: 91827 77590

WANTED

★ఇంటర్, డిగ్రీ చదివి ఖాళీగా ఉన్న వారికి కంప్యూటర్ & ఇంగ్లీష్ కోర్సులు నేర్పి, కార్పొరేట్ సంస్థలలో ఉద్యోగ అవకాశాలు చూపించబడును. 7997997364/5.
NT-327958

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌కు ఘననివాళి

గడ్కోల్‌లో భగత్‌సింగ్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు

జిల్లాకేంద్రంలో నివాళులర్పిస్తున్న వీహెచ్‌పీ ప్రతినిధులు..

బోధన్‌లో భగత్‌సింగ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సీపీఐ (